చిన్నకథ

మిట్టపల్లాలు

ఆఫీసు హాల్లో ఉన్న గడియారం టంగ్ టంగ్ మని ఐదు గంటలు కొట్టింది. గంటల శబ్దానికి పైళ్లలో మునిగి ఉన్న పరంధామయ్య తలెత్తి గడియారం వైపు దృష్టి సారించాడు. ఖచ్చితంగా యైదు. గడియారం నుండి దృష్టి తప్పించి, హాలును ఒక్కసారి కలయ జూశాడు. ఆఫీసు హాలంతా నిర్మానుష్యంగా ఉంది. తన సీటు కెదురుగా ఆఫీసు వ్యూహ అప్పుడే వచ్చి నిలువబడ్డాడు. ఎందుకన్నట్లు పరంధామయ్య, వ్యూహను ప్రశ్నార్థకంగా చూశాడు.

''ఎకవుంటెంటుగారు జీతం తీస్కోడాన్కి రమ్మంటున్నారండి. ఆ రక్కడ తొందర పడుతున్నారు. జీతం తీసుకోడాన్కి మీ రొక్కరే మిగిలారంట'' అన్నాడు బంట్రోతు. పరంధామయ్య పర్వతాల ననుకరిస్తూ నికటాట్టహాసాలు చేసే రాక్షసమూకల్లా ఉన్న ఆఫీసు కాగితాల దొంతులను ఒక్కసారి వీక్షించి భారమైన నిట్టూర్పు విడచి ''పద వస్తున్నా'' అని కళ్ల జోడు సర్దుకుని రావున్న వెనుక వెళ్లాడు.

ఎకవుంటెంటు శ్రీధరం పరంధామయ్యను చూడగానే ''రండి బాబూ మీ రొక్కరే మిగిలారు. మీ జీతంయిచ్చి యింకా లెక్కలొక్కటి చూసుకునే సరికి చల్లగా ఏడవుతుంది. ఏమిటో. ఈ వేళన్నా వేగురం పని తెముల్చుకుని పోదామన్నా ఏలువడదు.'' అన్నాడు అటోలా ముఖం పెట్టి.

''అదే శ్రీ ధరం గారూ! జీతం తీసుకోడాన్కి ఎన్నిసార్లు ధావటాన్కి ప్రయత్నించినా అన్ని సార్లూ అజ్జీ వచ్చాయి. ఒకసారి బయలు దేరే సరికి ఆఫీసరు గారి కబురు. ఇంకోసారి వద్దామని లేచే సరికి అర్జంటు ఫైలు అప్పుడే పెద్ద దొరగారి దగ్గరనుండి రావటం.'' ఎక్సిటెన్సు రిజిస్టరులో కెవెన్యూ బిల్లుమీద సంతకం చేస్తూ, ప్రావిడెంట్ ఫండ్ అప్పు బాపతు ఎంత మినహాయించారా అని చూస్తూ అన్నాడు. అప్పు బాపతు మినహాయింపు 25 రూపాయలు, చెక్కరిస్తూ కనిపించాయి పరంధామయ్య కళ్లకు.

''అట్టే 25 రూపాయలు మినహాయించారా'' బాధగా అన్నాడు పరంధామయ్య.

''ఈ నెలలో కొత్తముంది. ప్రతి నెలా అంతేగా కోస్తున్నాం'' అన్నాడు శ్రీధరం.

''అంతే లెండి'' అని శ్రీధరం యిచ్చిన 83—15—0 తెక్క పెడుతూ వక్కకు తిరిగాడు. పరంధామయ్య.

''బాబూ! పరంధామయ్య బాబూ! మమ్మల్ని మరచినట్లున్నారు.'' అన్నాడు కో ఆపరేటర్ బ్యాంకు సెక్రటరీ.

''అబ్బే మరచిపోతానా! అందులో మిమ్మల్ని... ఎంత బాబూ యివ్వాలి'' అంటూ అటువైపు దృష్టి సారించాడు పరంధామయ్య.

''ఎంతా ప్రతి నెల యిస్తున్నాదేగా. పదిహేను రూపాయలే.'' అన్నాడు సెక్రటరీ కళ్లకో గుమస్తా వెంకటప్ప.

''దాచేస్తున్నారు బాబూ!'' ముఖంలో బలవంతాన నవ్వు సర్దుటకు ప్రయత్నించినా నవ్వులు గూడా చెక్కు బజ్జారు పాలు చేస్తాయి. క్రిందటి నెల వడ్డీ వచ్చేనెలతో తప్పక యిస్తానని ఇందు కొప్పుకొండ ప్రయత్నం మీద తప్పించుకున్నాడు. ఇప్పు డెలా వీడి కబంధ హస్తాల నుండి/ తప్పించుకోవడం. వాడి కళ్లబడితే ఈ నెల వడ్డీ, క్రిందటి నెల వడ్డీ వెరసి నలభై రూపాయలు ముక్కు మీద గుద్దినట్లు అచ్చితంగా వసూలు చేస్తాడు. పరంధామయ్యకు కాబూలీ వాడి బారినుండి తప్పించుకునే మార్గం ఎన్ని విధాల తరచి, ప్రయత్నించినా గోచరించడం లేదు. ఏమి చేయటానికి తోచక అప్పుడిని పిలచి ''ఒరేయ్ అప్పుడూ! చిన్న ఉపకారం చేసి పెడతావురా'' అని నీరస కంఠంతో అర్థించాడు పరంధామయ్య. ఆయన ముఖం కళాకాంతులు లేక వెలవెల బోతూంది. మనిషి కృంగినట్లు నీరసభావం ఆయనలో వ్యక్తమవుతుంది.

పరంధామయ్య మినహాయింపులు పోగా మిగిలిన 68—15—0 జేబులో పెట్టుకొని భారంగా అడుగులు వేసుకుంటూ తన సీటు దగ్గరకు వెళ్లాడు. గడియారం, అరగంట అయినట్లుగా టంగ్ మని ఒక గంట కొట్టి ఊరుకొంది.

టేబిల్‌మీద కాగితాలు పర్వతాల నను కరిస్తూ వికటాట్టహాసాలు చేస్తున్నయ్.... సంవత్సరాల తరబడి, వళ్లు వంచి పనిచేసినా తరగని పని. ఏనాడో వింధ్యాద్రి విపరీతంగా పెరిగి సూర్య గమనాన్ని నిలిపిందట. ఇప్పుడు వింధ్యాద్రి పెరగటం మానుకున్నా, తన ఆఫీసు కాగితాలు మాత్రం వింధ్యాద్రి లా పెరుగుతున్నయ్. కాగితాలను సర్దుకుంటూ భారంగా నిట్టూర్పు విడిచాడు పరంధామయ్య. ఎంత సర్దినా తరగని గని తన సీటు. టేబిల్ మీద ఉన్న ఫైళ్లన్నింటినీ రికార్డు పెట్టెలో పెట్టి తాళం వేశాడు. అతి జరుగుర్లైన కాగితాల్ని కట్ట కట్టి రాత్రి యింటి దగ్గర పనిచేయటం కోసం ప్రత్యేకంగా ఒక దగ్గర పెట్టాడు. ఇంతలో గడియారం టంగ్ టంగ్ మని ఆరు గంటలు కొట్టింది. అసహన దృష్టితో ఒక్కసారి గడియారాన్ని తిలకించి, తిరిగి తన పనిలో నిమగ్నుడయ్యాడు పరంధామయ్య.

''ఏం పరంధామయ్య బాబూ! యింకా యింటి కెళ్ల లేదంటండీ'' అంటూ వాచ్‌మన్ అప్పుడు కుంటు కుంటూ హాల్లో ప్రవేశించాడు.

''అప్పుజీ నటరా, అప్పుడూ యింటికి... మనకు ఆఫీసుకూ ఎడతెగని సంబంధంరా నాయనా'' అన్నాడు పరంధామయ్య వినుగ్గా. పరంధామయ్య విసుగుతో యిచ్చిన సమాధానం విని అప్పు డేమీ మాటా డలేదు.

పరంధామయ్య కాగితాలు సర్దుకుంటూ అప్పుడిని ప్రశ్నించాడు. ''ఒరేయ్ ఇంటినుండేవా వస్తున్నావ్?''

''అవును బాబూ'' అని సమాధానమిచ్చాడు అప్పుడు.

''క్రింద నెవరున్నారు రా?''

''ఎవరు లేరు బాబూ.''

''గేటు దగ్గర'' అన్నాడు పరంధామయ అప్పుడి ముఖంలోకి చూస్తూ.

''ఆ గేటు కాదా! కాబూలీ ఆయన ఉన్నాడు. నే నొస్తుంటే మిమ్మల్ని అడిగాడు కూడా'' అన్నాడు అప్పుడు. అప్పుడి మాటలను వినగానే పరంధామయ్య ముఖం పాలిపోయింది. నుదుట ముత్యాల్లా చెమట బిందువులు చెమర్చాయి. క్షణకాలం పాటు మ్రాన్పడి పోయాడు. కాస్సేపటికి తెప్పరిల్లి అన్నాడు.

''ఎంత సేపయుంటుంది వాడొచ్చి.''

''అబ్బే కాసా సేపయుండట....''

పరంధామయ్య ఆఫీసు వరండామీదకువచ్చి స్తంభం చాటునుండి గేటువైపు దృష్టి సారించాడు. ఆకలిగొన్న పులిలా అరడుగుల కాబూలీ వాడు గేటు దగ్గర పహారా కాస్తున్నాడు. పరంధామయ్యకు విపరీతమైన భీతి ఆవహించింది. నెమ్మదిగా జేబునుండి పైకం తీసి తెక్కపెట్టాడు. చిల్లరతో కలిపి 68 రూపాయల పదిహేను అణాలు. ఎన్నిసార్లు తెక్క పెట్టినా తప్పితే. ఇప్పుడు కాబూలీ వాడికి కనీసం వడ్డీ అయినా యివ్వకపోతే కదలడు. పరువు పోతే పోతుంది. క్రిందటి నెల వడ్డీ వెరసి నలభై రూపాయలు ముక్కు మీద గుద్దినట్లు అచ్చితంగా వసూలు చేస్తాడు. పరంధామయ్యకు కాబూలీ వాడి బారినుండి తప్పించుకునే మార్గం ఎన్ని విధాల తరచి, ప్రయత్నించినా గోచరించడం లేదు. ఏమి చేయటానికి తోచక అప్పుడిని పిలచి ''ఒరేయ్ అప్పుడూ! చిన్న ఉపకారం చేసి పెడతావురా'' అని నీరస కంఠంతో అర్థించాడు పరంధామయ్య. ఆయన ముఖం కళాకాంతులు లేక వెలవెల బోతూంది. మనిషి కృంగినట్లు నీరసభావం ఆయనలో వ్యక్తమవుతుంది.

''ఏటి బాబూ సెయ్యాల'' అన్నాడు అప్పుడు ఆస్యాయంగా.

''చూశావూ! ఆ కాబూలీ వాడు నా కోసమే ఎదురు చూస్తూ కూర్చున్నాడు. నేనప్పుడు వాడి కళ్ల బద్దానా ముక్కుమీద గుద్దినట్లు నలభై రూపాయలు వసూలు చేసుకు పోతాడు. జీతంలో అన్ని మినహాయింపులు పోగా నా చేతి కొచ్చింది అరవై ఎనిమిది రూపాయలు. ఇందులో నలభై రూపాయలు పోతే యీ నెలంతా ఎలా గడవడం. ఏదో ఉపాయం చేసి వాడి నిక్కడనుండి తంపించేస్తావా! నీకు పుణ్యముంటుంది... బాబ్బాబు'' అని పరంధామయ్య వణకుతున్న తన చేతులతో నైట్ వాచర్ అప్పన్న చేతులను గట్టిగా పట్టుకున్నాడు. పరంధామయ్య వ్యథను అప్పుడు అర్థం చేసుకున్నాడు. వాడూ జీవితంలో కష్టాలు ననుభవించిన వ్యక్తి. పిల్లలు గల తండ్రి. పరంధామయ్య హృదయ వేదన అప్పుడి హృదయంలోని జాలిని మేల్కొల్పింది.

''అమ్మ నాడు అందుకే యింతసేపటి నుంచి అక్కడ గస్తీ కాస్తున్నాడు. ఇప్పు డెలా ఆడిని యిక్కడినుంచి పంపేయ్యటం. ఆడి మాయ కళ్లు కప్పటం మా కష్టమే...'' అని క్షణకాలం ఆలోచించి నరే. పరంధామయ్య బాబూ! పెద్ద గేటులో నుండెలితే ఆడు తప్పకుండా మిమ్మల్ని అడ్డుతాడు. అరుచుకని ఎనక గేటు తాళం తీస్తాను. అక్కడ నుండి అల్లా మటూ తిరిగి యింటి కెళ్లండి.'' అని ఉపాయం చెప్పాడు వాచ్‌మాన్ అప్పుడు.

పరంధామయ్యకు ఆ ఉపాయం అప్పటికి ఆణి ముత్యాలంటే దనిపించింది. కాని పరంధామయ్య మనసు ఒక్క క్షణం మథన పడ్డది. ధైర్యంగా రాజమార్గం గుండా పోలేక భయంతో యిరుకు సందులనుండి వెళ్లవలసి వచ్చింది. కాని గత్యంతరం లేదు. తనకు ప్రస్తుతం రెండే రెండు మార్గాలు. ఒకటి దొరల రాజమార్గం గుండా వెళ్లి, కాబూలీ వాని హస్తాల్లో చిక్కి నెల్లాళ్ల కష్టార్జితంలో నలభై రూపాయలు వాడి చేతిలో పోసి, మిగిలిన స్వల్ప పైకంతో భార్యా బిడ్డలను పస్తులతో బాధ పెట్టడమో, లేక, వెనుక గేటు గుండా ఇంటికి వెళ్లి అప్పటికి కాబూలీ వాని కబంధ హస్తాల నుండి తప్పించుకోవడమో... ''ఏ దారి గుండా వెళతావ్'' సూటిగా ప్రశ్నించింది మనసు. ఆ ప్రశ్నతో పరంధామయ్య క్షణకాలం పాటు తర్జన భర్జన జరిపాడు. ''ఇప్పటికి వాడి చేతులలో పడకుండా వెనుక గేటునుండి యింటికి వెళ్లి తప్పించు కుంటే, రేపు ఎవడు రక్షిస్తాడు ఆ ముష్కరుని బారినుండి'' తీవ్రంగా ప్రశ్నించింది అంతరాత్మ. నిజమే రేపెవడు రక్షిస్తాడు. వాడు యింటిపై దండయాత్ర చేసే విధిలో సలుగురి ముందూ పరువూ ప్రతిష్ఠా మంట గలిపితే యింకేమున్నా ఉందా! నలుగురిలో ఎంత తలవంపులు. పరంధామయ్యకు ప్రాణం కన్న పరువూ ప్రతిష్ఠలు అధికం. పరంధామయ్యకు మనసులో యీ ఆలోచన ఉత్సాహ మనగానే, నిరుత్సాహం డయ్యాడు. మేధస్సు తీవ్రంగా పని చేస్తుంది.

''ఇప్పటికి యిక్కడి నుండి యింటికి వెళితే చాలు....తరువాత ఆ విషయం ఆలోచించుకోవచ్చు. కుటుంబ గౌరవం ప్రతిష్ఠ ఆలోచించుకుంటే భార్యా బిడ్డలు యీ నెలంతా ''ఆలో లక్ష్మణా'' అని ఆక్రోసిస్తారు. సమయాన్ని బట్టి మానవుడు ప్రవర్తించాలి. పనుదేపురంటంటి వాడు సమయానికి కట్టుబడి గాడిదకాళ్లు పట్టుకున్నాడు. అంతకంటే నీవు ఘనుడవా! వెళ్లు. వెనకు గేటు ద్వారా బయట పడు'' అని ఆజ్ఞాపించింది తన సంసార బాధ్యత. చివరకు పరంధామయ్య అన్నాడు. ''అప్పుడూ! నీవు చెప్పిన ఉపాయమే యిప్పటికి సమంజసమని తోస్తుందిరా నన్ను! అని కాగితాల కట్టను పంకను పెట్టుకొని అప్పుడి వెనకాల నెమ్మదిగా వెళ్లాడు. అప్పుడు ఆఫీసు వెనుకగేటు తీసి ''జాగ్రత్త పరంధామయ్య బాబూ! దీకటి, అలసాటు లేని వారి'' అని హెచ్చరించాడు.

''అవునురా! అప్పుడూ! ఇప్పుడు నేను చేసే పని కూడ అలసాటు లేనిదే! దొరీ మంచిది కాదు • తేసే పనీ మంచిది కాదు. రెండు విధాలా జాగ్రత్త తీసుకొని వెళ్లాలి.''అని నిరుత్సాహంగా నవ్వి, చీకటితో భారంగా అడుగులు వేసుకుంటూ యింటి నుబుంగా నడక సాగించాడు పరంధామయ్య.

ఆర్థిక తృప్త్యా చూస్తే సమాజంలో రెండు తరగతులకు చెందిన వ్యక్తు లున్నారు. ఉన్నవారు, లేనివారు సమాజంలో యీ రెండు తరగతులకు చెందిన వ్యక్తులే గాక మధ్య తరగతికి చెందిన వ్యక్తులు అధికంగా ఉన్నారు.

ఈ మధ్య తరగతికి చెందిన వ్యక్తుల జీవితాలు సుఖ విచ్ఛిత్తిగా ఉంటాయి. సంపన్నుల జీవితాలలో కష్టాలు లేవు అనటం అంత సమంజసం కాదు. వారికి తగ్గ కష్టాలు వారికి ఉన్నాయి. కాని బాహ్య దృష్టికి మాత్రం వారి జీవితం, రెండు మూడు తరవాలకు చెందిన వ్యక్తుల కంటే పై స్థాయిలో ఉన్నాయి. లేని వారి జీవితంలో లేమి తనం విపరీతం..... అందువలన వారికి జీవితం పూర్తిగా బాధాకరం. ఇక మిగిలిన మధ్య తరగతి వ్యక్తుల జీవితం, ఉన్నవారి, లేనివారి జీవితాలతో పోల్చి చూసే యిది దేనికీ చెందదు.

ఈ మధ్య తరగతి అటు సంపన్నుల పైభవాల్ని అశించలేదు. ఇటు లేనివారి, లేక బీదవారి బాధల్ని భరించలేదు. పరువు ప్రతిష్ఠలపై అభిమానం మెండు. వాటిని కాపాడుకోడానికి శత విధాల ప్రయత్నిస్తారు. ఆ ప్రయత్నంలో ఎంత వరకూ సఫలీ కృతు లౌతారో ప్రత్యేకంగా చెప్ప నక్కరలేదు. ధనవంతుడు దేహీ అని ఒకడిని అర్థించ నక్కరలేదు...బీదవాడు అవసర మొస్తే ఒకడిని అర్థించగలడు. కాని మధ్య తరగతికి చెందినవాడు అటు అర్థించకుండా గడుపుకో లేడు. ఇటు అర్థించటానికి ముందంజ వేయలేడు. రెండు ముక్కల్లో చెప్పాలంటే మధ్య తరగతి మానవుని జీవితం త్రిశంకు స్వర్గ సాదృశ్యం. ''కాసేనానికి పెద్దది, గాసం రాకు చిన్నది'' అన్న సామెతను సార్థకం చేస్తాడు మధ్య తరగతి కుటుంబీకుడు. పెద్ద ఎత్తులకు పోవటానికి సౌకర్యం కాదు. ఒక మెట్టు క్రిందకు దిగటానికి మనస్కరించదు. జీవిత రంగంలో అతి సుమధురమైన పాత్రధారి మధ్య కుటుంబీకుడు. ఏ కోణం నుండి సూక్ష్మ దృష్టితో పరిశీలించినా మధ్య తరగతి కుటుంబీకుని జీవితం బహు విచిత్రమైంది. ఆ జీవితాన్ని ఆరిటాకుతో పోల్చవచ్చు. ప్రభంజన ధాటికి తట్టుకోలేదు. నవాజాబు వృద్ధికి నిలువలేదు. పరంధామయ్య యీ తరహాకు చెందిన వ్యక్తి. పెద్ద కుటుంబీకుడు. అటు పేత్రార్జితం కాని, యిటు స్వార్జితం కాని లేశమైనా లేనివ్యక్తి. తండ్రి వలన తనకు అస్తి సంక్రమించక పోయినా, అప్పులకు మాత్రం వారసుడయ్యాడు. అప్పుల భారంతో బాటు కుటుంబ భారం విపరీతమైంది. ఈ విపరీత భారాలతో పరంధామయ్య జీవితం బాధా క్రాంతమైంది. అతని ఏభై ఏళ్ల జీవితంలో కనుగొన్న సత్య సత్యం ''జీవితం పూలబాట కాదు. అది కంటకావృతం...ఎటుచూసినా ఎగుడి దిగుడు బాటలే. అది అనంత సాగరం లాంటిది.''

పరంధామయ్య కనుగొన్న యీ సత్య సత్యం క్రొత్తది కాదు. ఈ క్లేశ పూరితమైన జీవిత యాత్ర చేస్తున్న ప్రతి మధ్య తరగతి కుటుంబీకుడు ఏనాడో తెలుసుకొన్న ''దివ్య సత్య'' మిది.

పరంధామయ్యకు కష్టాలు రుచి బాల్యం నుండి అలవడింది. అతని విద్యాభ్యాసం హైస్కూలులో అంతమైనా, ఆ కాస్త చదువుకే హరి బ్రహ్మాదులు తలక్రిందులు పడినట్లైంది. అతి ప్రయాసపడి మెట్రిక్యులేషన్ పరీక్షలో ఉత్తీర్ణుడయ్యాడు. అతనితోటి విద్యార్థులు ఉత్తీర్ణులైన వారు కాలేజీ విద్యాభ్యాసాని కని ఉరకలు వేస్తూ, పట్టణాల్లో కాలేజీలలో చేరుతున్నప్పుడు అతని హృదయం కూడ కాలేజీ చదువుకు అర్రులు చాచింది. ''ఎంత కష్టమైనా సరే కాలేజీ విద్యాభ్యాసం చేయాలి'' అని నిశ్చయించుకున్నాడు పరంధామయ్య. ఆనిశ్చయంతో, నెమ్మదిగా తండ్రి దగ్గరకు వెళ్లి భయపడుతూనే తన కోర్కె తెలియజరచాడు. ఆ కోర్కె విని సరికి తన తండ్రి ముఖంలో పాషూపిన విచారవాహినులు యీ నాటికీ పరంధామయ్య మరచిపోలేడు. కళాశాల చదువుకు ఉత్సాహ పడుతున్న పరంధామయ్య అలసి సిమురుతూ, తండ్రి అన్న మాటలు ఇప్పటికీ కూడా అతని చెవిలో ప్రతిధ్వనిస్తూనే ఉన్నాయి. ''కాలేజీ చదువులు మనలాంటి వారికి అందు బాటులో ఉండవు నాయనా! దాని తెంతో అదృష్టముంటే గాని అభ్యంకావు. నాలాంటి దురదృష్ట సంతాని కొడుకువై పుట్టినందుకు నీకు ఆ అదృష్టం లేదురా తండ్రీ!'' తండ్రి మాటలు పరంధామయ్యలో మొలకెత్తిన ఆశను సమూలంగా తెగనేసాయి. అంతే, కాలేజీ విద్యాభ్యాసం గురించి పరంధామయ్య సురెక్కడా, ఎప్పుడూ ఎవరితోనూ ప్రస్తావించలేదు.

పరంధామయ్య మెట్రిక్యులేషన్ పరీక్షలో ఉత్తీర్ణుడవటం, ఆ వెంటనే ఉద్యోగ ప్రయత్నంతో నిమగ్నుడవటం ఒకటి వెంట ఒకటిగా జరిగాయి. అతి ప్రయత్నం మీద రెవిన్యూ ఏపార్టు మెంటులో టెంపరరీ గుమాస్తాగా నేరటం జరిగింది. ఆ ఉద్యోగం అతని అభిరుచికి సరిపోక పోయినా, గత్యంతరం లేక ఆ ఉద్యోగాన్నే సంజీవిలా భావించి ఉద్యోగ జీవితంలో ప్రథమ సోపానాన్ని నిర్మించుకున్నాడు పరంధామయ్య.

తోటి గుమాస్తాలు, పైవారు కూడ ఆంటూండే వారు ''అకౌంటెంటు టెన్సు, తదితర రెవిన్యూ టెన్సులు ప్యాసయితే, క్రమంగా డిప్యూటీ కలెక్టర్ హోదాకు కూడా పోవచ్చు. ఈ విధంగా చెపుతూ, తిరుగులేని ఘాటైన ఉదాహరణ లిస్తూండే వారు. ఫలానా డిప్యూటీ కలెక్టర్ మెట్రిక్యులేషన్ పాసయిన వాడే. ఇన్సు డతన్ని చూడు. డిప్యూటీ కలెక్టరై కూర్చున్నాడు. ఫలానా కలెక్టర్ గారి పరనవల్ అసిస్టెంటు స్కూల్ ఫైనల్ ప్యాసయ్యాడు.'' ఇంకా యింటాటి అనేకమైన ఉదాహరణలు. అప్పుడు పరంధామయ్యకు వారి మాటలు వింటూంటే డిప్యూటీకలెక్టర్ హోదాగాని, వర్సనల్ అసిస్టెంట్ హోదాగాని తనకు చాలా సామీప్యంలో ఉన్నట్లు ఊహించుకొనేవాడు. కాని అనాటి ఆశే ఈ నాడు అతని హృదయంలో నిరాశను సృష్టించింది. అతని ముప్ఫై సంవత్సరాల ప్రభుత్వ సేవలో గ్రహించిన మరొక సత్య సత్యం ''అదృష్టంతో బాటు స్థీయాభివృద్ధిని కాంక్షించే ఒక మహావ్యక్తి తన సరన నుంచే గాని ఏ వ్యక్తీ కూడ ఉద్యోగంలో ఉన్నతి సోపానాల నధిష్ఠించడు. అటువంటి మహా వ్యక్తి లేకుండా ఎవరైనా ఉన్నత పథంలో ఉన్నారూ అంటే అది దైవ లీల అనీ, మహా అదృష్టమనీ పేర్కొనాలి.'' ఇది పరంధామయ్య కనుగొన్న రెండవ సత్య సత్యం.

ఆ నాటి పరంధామయ్య ఊహలు, యీ నాటికీ, ముప్పయి సంవత్సరాల తరువాత గూడ పట్టి ఊపాలే. కాని ఆ నాటి ఊహలకు, యీ నాటి ఊహలకు చాల భేద ముంది. ఆ నాటి అతని ఊహలు, ఆశలు ఏ నాటికైనా ఫలవంతమౌతాయని కలలు గనే దినా లవి. కాని యీనాటి తన ఊహలకు, ఆశలకు పరిమిత దశ లేదు అని పట్టి ఊహలు మాత్రమే. గుమాస్తాగా చేరిన ఆనాటినుండి అనగా ముప్ఫయ్ సంవత్సరాల పూర్వం నాటినుండి, ఈ నాటి వరకూ అదే స్థానంలో అచలితమైన సుస్థిర స్థానాన్ని ఏర్పరచుకున్నాడు పరంధామయ్య, కాని అప్పటికీ యిప్పటికీ ఒక్కటే ఒక్క భేదం. ఉద్యోగంలో చేరినవాడు టెంపరరీ గుమాస్తా. ఈనాడు పరంధామయ్య పెర్మనెంట్ గుమాస్తా. ఆ ఉద్యోగంలో ఉండగానే అతనికి వివాహమైంది. ఆ ఉద్యోగ కాలంలోనే అతను పుత్రికా పుత్రులను గన్నాడు. ఆ ఉద్యోగంలోనే అతని తల నెరసింది. జవసత్వాలు ఉడుగుతున్నయ్. ఆ ఉద్యోగంలోనే, డైపరీల ఎలా ఉంటుందో ఏమిటో మరి, రిటైరైతే అందులోనే రిటైరవుతాడు. లేకపోతే ఆ ఉద్యోగంలోనే ప్రాణాలను విడుస్తాడు. శరీరంలోని ప్రతీభాగం ఆఫీసుకు అంకితమై పోయింది.

అతని నరాలలో ఆఫీసు రక్తం ప్రవహిస్తూంది.

అతని ఆలోచనలు ఆఫీసుకు సంబంధించినవి....

స్వతంత్ర భావం ఆయువులో లేనే లేదు. ఆశ లేదు. కోరిక లేదు—అన్నీ ఉడిగి పోయాయి. కాని మహా పర్వతాకారంతో బాధ్యతలు మాత్రం అతని హృదయంపై స్థిర స్థావరాన్నేర్పరచుకున్నాయి. ఒక వైపు ఉద్యోగ బాధ్యత, మరొక వైపు సంసార బాధ్యత.... కొడుక్కు చదువు.... కూతుళ్లకు పెళ్లి—ఒకటా రెండా సమస్యలు కెరటాల్లా, ఒకదానివెంట మరొకటి ఎక్కడ బడితే అక్కడ ఉప్పొంగి మునుతున్నాయ్. ఈ బాధ్యతల భారాన్ని అతను భరించగలడా? పరంధామయ్య ఆనాడు, కాలేజీ విద్య అభ్యసించడానికి తాహతు లేనివాడై, నాతాశుడై ఉన్నాడు. ''పనుల కాలేజీ సోపానాల నెక్కే యోగ్యత లేకపోయినా, ఖర్చు ఎంత బాధ పడైనా సరే, తన కుమారునికైనా కళాశాల విద్య చెప్పించాలని తహతహ లాడాడు. ఆ నిశ్చయాన్ని యిప్పుడు కార్యరూపంలో పెట్టాడు.

కొడుకును కళాశాలలో చేర్పించాడు. చేర్పించడమైతే చేర్పించాడు కాని కళాశాల విద్యార్థికి కావలసిన కనీసపు సౌకర్యాలనైనా కల్పించ గలిగాడా? ఏనాడైనా పైసు లేకుండా కాలేజీ ఫీజు పెట్టి గలిగాడా? శుభ్రమయిన గుడ్డలను కొని కొడుకు కివ్వగలిగాడా? అవసరమైన పుస్తకాలను కొనగలిగాడా? ఏలా ఆ కుర్రవాడు చదువుకు వస్తున్నాడో భగవంతునికే తెలియాలి.

ఇంటి, వెళ్లలా ఎదిగి వెళ్లకి సిద్ధంగా అవగాహన కొచ్చిన కుమార్తెలు. ఈ కలి యుగంలో ఒక్క కూతురును కనడమే మహాపాపం. అలాంటిది పరంధామయ్యకు నలుగురు కుమార్తెలు. అందులో ఇద్దరు వివాహానికి సిద్ధంగా ఉన్నారు. ఈ గడ్డు రోజులలో సాధారణ జీవితమే గడపడం మహా మహనంగా ఉన్నప్పుడు ఖర్చులలో కూడిన యీ వివాహాది శుభ కార్యాలను ఏ విధంగా జరుపగలడు?

ఒక వైపు సంసార భారం, మరొక వైపు అప్పుల బాధ, మరొక మూలనుండి అంకుశపు పోటులా కూతుళ్ల వివాహ సమస్య, మరొక వైక్కనుండి కంట్లో నలుసులా కొడుకు చదువు!

ఇన్ని బాధలతో సతమత మవుతున్నాడు పరంధామయ్య. పాపం! పరంధామయ్యమీద పరంధామునికి దయ తప్పింది. ఒకవేళ దయ తప్పక పోతే ఆ పరంధాముడు, పరంధామయ్యను అన్ని విధాల పరీక్షలే చేస్తున్నాడో!

* * * *

ఆఫీసునుండి నెమ్మదిగా కాళ్లీడ్చుకుంటూ పరంధామయ్య యింటికి చేరుకున్నాడు... ఇంట్లో అడుగు పెట్టేసరికి పరంధామయ్య హృదయం గతుక్కు మన్నది. ఇల్లంతా ఏక కోలాహలంగా ఉంది. చిన్న పిల్లల ఏడ్పులతో యింటి పైకప్పు ఎగిరి పోతుందేమో అన్నట్లుంది. ఆ ఏడ్పుల మధ్య ఆడవాళ్ల సంభాషణలు ఆకాశాన్నంటుతున్నాయి. అటువంటి సమయంలో పరంధామయ్య తన అలసి సొలసిన దేహాన్ని యింటికి జేరవేశాడు. వరండా దాటి గదిలో అడుగు పెట్టేసరికి నవ్వు ముఖంతో ఎదురైంది గృహిణి లక్ష్మమ్మ.

''ఏమిటే సందడనట్లు'' ప్రశ్నార్థకంగా, ఆమె నుద్దేశించి దృష్టి నిలిపాడు పరంధామయ్య.

''మా తమ్ముడు పిల్లలు వచ్చారండి—మధ్యాహ్నం బండిలో'' అంది లక్ష్మమ్మ. ఆమె ముఖంలో తమ్ముడు వచ్చినందుకు ఆనందం తొణికిసలాడుతుంది. పరంధామయ్య హృదయంలో పెద్ద బండ పడినట్లయింది. తమ్ముడు పిల్లలు అంటే ఇద్దరో ముగ్గురో కాదు, ఆ కుటుంబం చాలా పెద్దది. మొత్తం ఏడెనిమిది మంది జనాలా. అందులోనూ ఆయన సలీపుత్ర పరివార సహితంగా విచ్చేసినట్లుంది. పరంధామయ్య ఒక్క క్షణకాలం పాటు మ్రాన్పడి పోయాడు. భర్త అలా నీరసభావం ప్రదర్శించడం లక్ష్మమ్మ కనిపెట్టి కొంచం చిన్నబుచ్చుకుంది. ఇంతలో ప్రవేశించాడు బావ మరిది రంగంలోకి. ''ఓహో! బావగారూ ఆఫీసు నుంచి యిదేనా రావటం. మమ్మల్ని మరచినట్లున్నారు'' పలుకరిస్తూ ప్రవేశించాడు బావ మరిది.

''ఆ మరచిపోవటం మేము కాదు. ఆ మరచేది మీరే బాబూ...'' అన్నాడు పరంధామయ్య కోటు జేబులు తడుముకుంటూ. ఆయనకు ఏమి మాట్లాడానికి తోచలేదు. ఒకరి నొకరు చూస్తూ క్షణకాలం పాటు అలా నిలువబడి పోయారు. అతని మస్తిష్కంలో అనేక ఆలోచనలు గిర్రున తిరుగుతున్నయ్. జేబులో ఉన్న నెలలోజుల వేతనం మినహాయింపులు పోగా మిగిలిన 68 రూపాయలు ఎన్ని ఖర్చులకని సర్దగలడు.

ఒకవేళ మర్నాడు ఉదయం తన యింటి మీద కాబూలీవాడు దండయాత్ర చేస్తే జీతంలో తన కేక మిగిలే దేమిటి?

కాబూలీవాడిని ఏదో ఉపాయంతో వదలుకొని ఈ పైకంతో బంధువులకు ఉన్న నాల్గు రోజులు లేదనుకుండా ఖర్చుపెడితే, ఈ నెలంతా తన కుటుంబం ఎలా గడువుతుంది.... ఈ ఖర్చులు కాక, కుర్ర వాడి కాలేజీ జీతం, ఆరు నెలల బట్టి బకాయి పడిన యింటద్దె, రతితర చిన్న పెద్ద అప్పులు,...ఎలా తీర్చటం.... పరంధామయ్య బుర్రలో రైళ్లు పరుగెడుతున్నయ్; భూకంపాలు లేస్తున్నయ్; అగ్ని పర్వతాలు బ్రద్దలవుతున్నయ్.

ఈ ఆలోచనలతో పరంధామయ్య, భావమరిదితో సమంగా మాట్లాడలేక పోయాడు. కొద్ది నిముషాల పాటు వారిద్దరి మధ్య నిశ్శబ్దం అలుముకుంది. ఇంతలో లక్ష్మమ్మ భోజనాలకు లేవమని వంటింట్లోనుండి కేకవేసింది. పరంధామయ్య, భావమరిదిని భోజనానికి లేవమని చెప్పి బట్టలు మార్చుకోడానికి వెళాడు.

భోజనాల సమయంలో, పరంధామయ్య భావమరిది, సతీ పుత్ర సమేతంగా వచ్చిన కార్యం తెలుసుకొని క్షణకాలం పాటు స్తబ్ధుడయాడు. భావమరిది వచ్చిన పని రెండు మూడు రోజులలో అయ్యే పనికాదు. కనీసం నెలరోజుల పాటైనా మజాంచేస్తే కాని వెళ నేరే పనికాదు. ఆసుపత్రి పని. వారు వచ్చిన పని తెలుసుకున్న తరువాత, పరంధామయ్యకు అన్నం సహించలేదు. ఏదో యింత ఎంగిలి పడి ఉస్సురని నిట్టూర్పు విడుస్తూ చిన్నతి దగ్గర నుండి లేచాడు.

భోజనాలు, చక్కబెట్టు అయిన తరువాత అందరూ వీధి వరండా మీద కూర్చొని కులాసాగా మాట్లాడుకుంటున్నారు. అందరూ అలా కులాసాగా మాట్లాడుకుంటూ నిశ్చింతగా నవ్వుతూంటే, పరంధామయ్య హృదయంలో విపరీతమైన బాధ కలుగజేస్తుంది. తన బాధ లెవరికి కావాలి? ఉదయం నిద్రనుండి లేచిన దగ్గర నుండి మళ్లీ రాత్రి 12 గంటలకో నిద్రపోయే వరకు ఏ ఒక్క క్షణం విశ్రాంతి తీసుకోకుండా చేతులు విరగొట్టుకొని శ్రమపడి తెస్తే నిశ్చింతగా కూర్చుని ఖర్చుపెట్టే వారి కేం తెలుస్తుంది తన బాధ.

ఇంట్లోనుండి బయటకు అడుగు పెట్టేసరికి, ముఖం వాచేటట్లు అప్పులవాళ్లతో వీపాటుల్లో తిని నవ్వుల పాలయే తన బాధ లెవరికి కావాలి? సూర్యోదయంతో ప్రారంభం పాలవాడితో తగాదా. మూలవాడితో కయ్యం. కూరల మనిషితో యుద్ధం. ఇత్యాది అనేక యుద్ధాలు చేసి, ఓటమి పొంది వాళ్లతో సంధికి దిగి (లతిమిలాడి, ''డబ్బు రేపిస్తాను, ఎల్లుండిస్తాను'' అని నచ్చజెప్పి వాళ్లను పంపే తన బాధ ఎవరికి తెలుస్తుంది. ఈ బా

స్కినడెక్స్
కురుపులు, గజ్జి, పుండ్లు, ఎగ్జిమా, చర్మం వాపులు వగైరాలకు అమోఘ చికిత్స.
శ్రీపత్స కెమికల్స్ అండ్ డ్రగ్స్, (ప్రైవేట్) లిమిటెడ్., మద్రాసు—30.

ఘనతలకు అగ్రస్థానం
సూర్యహాన్ హెయిరాయిల్
కేశభద్రతకారకం

తీపిమిశ్రమంతో తన్నులభ్యతాడి
కేశములను ఉంగరములవలె చేయును
దారకనిచోటలేదు!
సూర్యహాన్ సెంట్రు కంపెనీ పిఠాపురం

ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ వర్క్స్ డిపార్టుమెంటు

పని పేరు :—గుంటూరు ప్రభుత్వ ఆస్పత్రి అవరణలో కొత్తగా నిర్మింపబడిన భవనములతో సహబంధు రాళ్లు పరుచుట.

పై నుదహరించిన పనికి సీలువేసిన టెండర్లు యల్. ఎస్. కంట్రాక్టు ఫారములో విజయవాడ సర్కిలు సూపరింటెండింగు ఇంజనీరు వారిచే వారి ఆఫీసులో 31—10—57 తేదీ సాయంత్రము 4 గంటల వరకూ తీసుకొనబడును. మిగతా వివరములకు శ్రీ సూపరింటెండింగు ఇంజనీరుగారికి దరఖాస్తు పెట్టుకొనవలయును.

1. టెండరు ఫారము ఖరీదు రు. 5.08 న.పై
2. ప్రథమ ధరావతు రు. 7,200
3. అదనపు ధరావతు రు. 7,200
4. టెండరు ఫారమ్ములు నిమిత్తం దరఖాస్తు చేరుటకు ఆఖరు తేది 24—10—57.

(సం) సి. కృష్ణారెడ్డి,
సూ. ఇంజనీరు, విజయవాడ సర్కిలు.

ఫారెస్టు డిపార్టుమెంటు
వేలము నోటీసు

సుమారు 2200 రక్త చందనపు కూపాలు, బండి కొగలు మొదలగు వ్యవసాయపు కొరముట్లు, సుమారు 10 టన్నుల బొమ్మ కొయ్య, జపాను క్వాలిటీ కొయ్య, శ్రీ దక్షిణ కడప డిస్ట్రిక్టు ఫారెస్టు ఆఫీసరు వారి వల్ల 28—10—1957 తేదీ రాజంపేట ఫారెస్టు రేంజి ఆఫీసులోను, 29—10—1957 తేదీ కోడూరు ఫారెస్టు బంగళాలోను బహిరంగముగా వేలము వేయబడును. వివరములకు శ్రీ దక్షిణ కడప డిస్ట్రిక్టు ఫారెస్టు ఆఫీసరు, కడప వారికి వ్రాసి తెలుసుకొనవచ్చును.

(సం) పి. వి. వెంకటరెడ్డి,
దక్షిణ కడప,
జిల్లా ఫారెస్టు ఆఫీసరు.

కావలెను

కృష్ణా జిల్లా నందిగామలో ఇండియన్ ఎక్స్‌ప్రెస్, ఆంధ్రప్రభ, ఆంధ్రప్రభ వార పత్రికలను అమ్మడానికి ఒక ఏజంటు కావలెను.
సర్క్యులేషన్ మేనేజర్,
ఆంధ్రప్రభ, మద్రాసు.

భాస్మిమేహాపాడ
చర్మవ్యాధులకు
చికిత్సగ్యారంటీ
కేటలాగు సలహాడబ్బీలు
జి. వి. రెడ్డి & కో
గోపాలపురం తూ.గో.జిల్లా రిజిష్టర్డ్

సంగ్రహ ప్రకటనలు

కావలెను

పోస్టు & టెలిగ్రాఫ్, రైల్వే, రేడియో స్టేషన్, మునిసిపల్ ఆఫీసు, ఎయిర్‌ఫోర్సు, నావీ మొదలగు ఆఫీసులలో రేడియో ఆఫీసర్లు, వైర్‌లెస్ ఇన్‌స్పెక్టర్లు, రేడియో సూపర్‌వైజర్లు, టెలిఫోను ఆపరేటర్లు, సిగ్నలర్లు, అసిస్టెంటు స్టేషన్ మాస్టర్లు, ఇంజనీర్లు మరియు మెకానిక్‌లు మొదలగు ఉద్యోగములకొరకు అభ్యర్థులనుండి దరఖాస్తులు కోరబడుచున్నవి. వివరములకు 4 అణా స్టాంపులు పంపవలెను. PRINCIPAL,
Telegraph & Wireless Section,
Institute of Radio Crafts,
Trunk Road, Guntur-1.

వాచీలకు, క్లైంపీసులకు ఆర్డర్లు బుక్‌చేసే నిమిత్తం కమీషన్‌మీద ఏజంట్లు కావలెను. ఫ్రీ క్యాటలాగుకు, క్యాలెండరుకు వ్రాయండి.
MORISON WATCH CO.,
232, D. Naoroji Road, Fort, Bombay-1

నెల్లూరు టౌన్‌లో పౌదరి బ్యాంకింగు ఆఫీసులో నెలకి రు. 75-4-115 స్కేలు జీతములు గల శాశ్వతమైన మిత్ర కలెక్టర్లు ఉద్యోగములు సంపాదించుకొనుటకు ఈ దిగువ అడ్రసు గలవారికి దరఖాస్తులు పంపుకోండి. కె. ఎస్. నారాయణచౌదరి, కావూరిపేట, డబ్ల్యు 14/217, నెల్లూరు.

ఏజంట్లు కావలెను

[illegible]
BALAN TEXTILES,
Jambai Post, (Via) Bhavani, S.I.

వ్యాసపీఠం
భాషా భేషజం

భాష అపారమైనది. ఒకవిధంగా అనాది అనంతమూ కూడ. మానవజాతి స్వరూప స్వభావా లెంతగా కాలక్రమానుసారం మారుతూ వచ్చినవో, అవెంత సంక్లిష్టములైనవో మన మాటా పలుకూ కూడా అంతే.

ఒకే మూలభాషలో నుండి రెండు మూడు శాఖలుగా చీలి, ఏ శాఖ కాశాఖ తిరిగి ఒక విశిష్ట భాషగా మారినది. అంతతో ఆగక ఒక్కొక్క విశిష్ట భాష కూడా క్రమ క్రమంగా ఎన్నో మార్పులకూ చేర్పులకూ ఆలంబనమయినది. ఎన్నో కొత్త మాటలూ, కొత్త పలుకుబడులూ చేరుతూ వచ్చినవి.

అంతతోనూ ఆగక భాష జనవ్యవహార సిద్ధం కనుక వాక్య విన్యాసాలలోనూ, పాత మాటలే కొత్త రూపాలలో అవతరించుటలోనూ విపరీతమైన మార్పులను చెందినవి.

భాషకు ప్రమాణం లోకం. ఆ లోకాన్ని అనుసరించి, గ్రంథాలలో నిబద్ధమైన భాషను సులువుగా తెలుసుకొనుటకై దిక్సూచిగా పనికి వచ్చేది వ్యాకరణం.

వ్యవహారంలోనుండి పూర్తిగా అంతర్గతమై, కేవలం గ్రంథస్థమయ్యూ, ఆచార వ్యవహారమాత్ర స్థితమయ్యూ ఉంటూన్న సంస్కృత భాషలోనే కాలాన్నిబట్టీ, దేశాన్నిబట్టీ అనేకం మార్పులు వచ్చినవి.

ఆ భాషకు పరమ ప్రామాణికమైన వ్యాకరణం రచించిన ఆచార్యుడైతయినీ ఈ అంశాన్ని అంగీకరించి, ఒక్కొక్క ప్రాంతంలో ఒకే పదాన్ని ఇలా ఉచ్చరిస్తారూ అంటూ అనుశాసించినారు.

అంతేకాక భాష అనంతమైనదని—నాంతం జగామ—అంటూ ముక్త కంఠంతో చెప్పినారు.

ఇదిలా ఉండగా మన తెనుగు నిత్య వ్యవహారంలో ఉంటున్న భాష. ముక్కోటి జనుల ముఖముఖ ఉన్నదే కాదు, మూడు ముక్కలుగా ఇంతదాకా విడివడి పెరిగిన ఖండాలలో వేరు వేరు రూపులను దిద్దుకొన్న భాష. ఇంతేకాక మనకు తెలిసీ-మిగిలిన-కావ్యాలలో వెయ్యేళ్లనుంచీ నలుగుడుపడుతూ వస్తున్న భాష.

ఇలాంటి భాషను అనుశాసించడం అంతయింతా పనికాదు. అయినా గ్రంథస్థ భాష కొన్నదారీ తెన్నూ చూపవలెనన్న ఉత్తమ లక్ష్యంతో వ్యాకరణాలు వచ్చినవి. వానిలో సూత్ర రచన, సంగ్రహ వివరణంలో విశిష్టతా ఉన్న బాల వ్యాకరణం బహుళ ప్రచారంలోనికి వచ్చినది.

అయితే ఆ తర్వాత హేమాహేమీలైన పండితులందరూ అదే వేదవాక్కని ప్రభు సంహితలా పరమప్రమాణంగా అంగీకరించి, దానికున్న పరిమితులు దానికీ ఉన్నవని గుర్తించక అలాగే వ్రాయాలనీ, పట్టుపట్టి కూచున్నారు.

అంతేకాక ఆ గ్రంథానికి వందల యేళ్ల ముందు వచ్చిన సాహిత్యంలోని వానిని కూడా ఆమోదించక పద్యాలు పద్యాలనే దిద్దివేయడమో, లేదా అవేవో తప్పులనడమో, గ్రామ్యములనడమో చేస్తూ వచ్చినారు.

మరి పూర్తిగా వ్యాఖ్యానాలూ, వివరణాలూ వంటివి వాడుక భాషలోనే ఉండగా, వానిని పూర్తిగా బాల వ్యాకరణం మూసలోపోసి రూపు మార్చివేసినారు.

అయినా వారి చేయిదాటిపోయినవీ, జారిపోయినవీ, అసలు వారిచేత పడనివీ అనేకం ప్రాచీన గ్రంథ సంచయంలో తద్వ్యాకరణ పరిధిలో ఇమడనివి మిగిలిపోయినవి.

ఇక దాక్షిణాత్య వాఙ్మయంలో నాటకాల పూర్వరూపాలైన యక్షగానాదులలో—కావ్యాలలో దొరికే అనేక చిత్రప్రయోగాలు కాక—వ్యావహారికం ఎన్నో వింగడింపులతో యథేచ్ఛంగా కానవచ్చినది.

ఇవేవీ కానక చూచిన మాటనల్లా, తను ముందు చూడక పోయినంత మాత్రంతోనో, తను చదువుకున్న వ్యాకరణంలో ఆపద ప్రక్రియ లేనంత మాత్రంతోనో పండితులు తప్పనంటూ ఏదో ఒక కృతిమమైన గ్రాంథికమన్న భాషను తయారుచేసి కాగితాలు నింపడమూ కొనసాగినది.

అలాంటి సమయంలో గిడుగు రామమూర్తి పంతులుగారు ఆనాటి మలోకరిద్దరితో కలిసి పాత్య భాషా పరిశీలనం చేయవలసి రాగా ఒక నూతన నిర్ణయాని కది దారితీసినది.

ఆ తర్వాత గిడుగువారు ప్రాచీన గ్రంథ పరంపరను కనులలో వత్తులు వేసుకొని పరీక్షించి, చేనకువేల ప్రయోగాలను సేకరించి, అసలీ గ్రాంథికమన్న కృత్రిమ రూపంలో ఎవరూ సరిగా వ్రాయలేరనీ, ఒకరు తప్పన్నది మరొకరు వ్రాశారనీ, ఒకరిలో తప్పన్నది తామే వ్రాశారనీ చూపించారు. శిష్ట వ్యావహారికం రచనకు అర్హమూ, అవసరమూ, అపరిహార్యమూఅని ఢంకా బజాయించి సిద్ధాంతీకరించినారు.

సరే ఆవాదం నేడు దాదాపు వ్రాస్తున్న వారిలో ముక్కాలూ ముప్వీసం అంగీకరించి ఆచరణలో అవలంబిస్తున్నారు.

అయినా ఇటీవల తిరిగి తప్పులు పట్టడం, అది సరికాదు ఇది సరికాదు అని తమ పరిమిత జ్ఞానంతో ఖండించడం తిరిగి తలయెత్తుతున్నట్లున్నది.

ఆ మధ్య ఒకానొక పండితుడు ఇటీవల వచ్చిన కావ్య సంకలనం 'ఉదయ ఘంటలు' విని విని ఇలాంటి తప్పులనే వెల్లడించడం, అవి సరైనవని ఖండించడం ఇందుకు ఉదాహరణగా తీసుకొనవచ్చును. అలాంటివేకాక అన్నివిధాలా నిర్దిష్ట వ్యాకరణ బలమున్న సంస్కృతంమాటనే "(పత్యహా పరివర్తనలే" అని అందులో ఉండగా అహాళ్ళద్ద స్వరూపం తెలియక (వ్రాశారనేంత వరకూ ఆ దోషదృష్టి వెళ్లి, అది సరని, తర్వాత సూత్రాలతో చెప్తే ఆగినది.

కానునే తిరిగి గిడుగువారి గ్రంథ సంచయం పునర్ముద్రణ పొందడం ఎంతైనా అవసరమని నా భావం.

(ప్రస్తుతం గిడుగువారి 'ఆంధ్ర భాషా భిక్షుక్కులభాషా భేషజం' తిరిగి అచ్చు పడినది—తత్సరిశీలనమే ఇది.

(ఆంధ్ర పండిత భిక్షుక్కుల భాషా భేషజం—రచ: శ్రీ. కే. గిడుగు రామమూర్తి పంతులుగారు, ప్రచురణ: విశాలాంధ్ర ప్రచురణాలయం, విజయవాడ, వెల రు. 2.50.)

శ్రీ కొక్కొండా వెంకటరత్నం పంతులు గారి రచనలలో—ముఖ్యంగా (పసన్న రాఘవంలో కొన్ని వందలు—ఖచ్చితంగా ఆ సంఖ్యను చెప్తే 2568—తప్పు లున్నవంటూ అనాటి తోడి ఉద్దండ పండితులైన వేదం వెంకటరాయ శాస్త్రిగారు విమర్శించారు.

ఆ విమర్శను (ప్రతిపదికగా పెట్టుకొని వారు తప్పులన్నవి తప్పులు కావనీ, అవి పూర్వ కవి (ప్రయుక్తాలేవనీ సోదాహరణంగా సాగుగా గిడుగువారు ఇందులో నిరూపించారు.

ఇంటుతో రెండు లక్షా లు సిద్ధించునట్లు చేసుకొన్నారు. అవి తప్పులు కాదు, అలాంటి "తప్పులు" మీరే చేశారు—పాతవారూ వ్రాశారు. అనే దొకటి.

మరి ఇంతింత కొమ్ములు తిరిగిన పండితులకే తప్పేదో ఒప్పేదో తెలియని ఈ గ్రాంథిక భాష బాబూ మామూలు మనుషుల కెలా బోధపడుతుంది—అన్నది మరొకటి.

ఏతావత ఇది పరిత్యజించి శుద్ధమైన శిష్ట వ్యవహారంలో వ్రాసుకోడం మెఱుగు అని తమ సిద్ధాంతానికి ఉపబృంహితంగా ఈ పరిశీలన కొనసాగించారు.

ఎవరివోతప్పు లనడం కాని, ఎవరివో సరైనవని కాని అదే పరమ లక్ష్యంగా కాక మరొక ఉత్తమ లక్ష్యంకోసం వారి విమర్శ (ప్రాసినారు.

ఆంధ్ర సాహిత్య పరిషత్తువారి వార్షిక సభకు అధ్యక్షత వహిస్తూ, భాషాదేవికి వచ్చిన జాడ్యం తొలగించాలన్నట్లు శాస్త్రిగా రన్న మాటమీద, ఈ గ్రంథాన్ని ఆంధ్ర పండిత భిక్షుక్కుల భాషాభేషజం అన్నారు. భేషజంలో ఉన్న ధ్వని తెనుగువా రందఱికీ తెలుసు.

ఎన్నెన్ని పదాల పుట్టుపూర్వోత్తరాలో, వానిని కవు లుపయోగించిన తెఱగులనో అనుసంధికంగా అతి గభీరంగా ఇందులో వంతులుగారు వివరించినారు. ఎన్ని అపపాఠాలనో (ప్రత్యాఖ్యానం చేసి సరైన పాఠాలను చూపించినారు.

ఆ పదా లన్నిటినీ మాటవరుసకైనా తిరిగి ఇక్కడ వివరించడం అనవసరంకాకున్నా, అతి విస్తారమవుతుందన్న భయం ఉన్నది.

'నమ్మ నేరనయ్యెదను' ఒప్పరయ్యెదిని—వంటి వానిని భారతంనుండే వా రుదహరించి, అవి తప్పన్న శాస్త్రులవారి వాదాన్ని పటాపంచలు చేసినారంటే—కడకు భారత (ప్రయోగాలైనా చూడక దోషైక దృక్కులైన వండితు లెలా తప్పంటారో తెలుస్తుంది.

అందులోనూ గిడుగువారు సాధ్యమయినంతలో యతి (ప్రాస స్థానాలలోనూ, ఛందోబద్ధంగానూ ఆ (ప్రయోగ మలా కాదేమో అనుటకు వీలు లేనంత పకడ్బందీగా చూసుకొని ఉదహరిస్తారు. అందు కెంత పాండిత్యం, బహుగ్రంథ పరిశీలనం, సునిశిత విశాల దృష్టి అవసరమో మన మహుమంటేనే భయమవుతుంది.

అట్లే సభ్యులనక సభికు లనరాదనీ, ద్యూత సభలోనివారే సభికులనీ అనుకునే వాదాన్ని తెలుగువారు పాటించలేదని ఎంత ఖరాఖండీగానో నిరూపించినారు.

ఇక నేటికీ "అందువల్ల" అంటే—వలన—అనవలెనంటూ సరిదిద్ద జూచేవా రెందఱో ఉన్నారు. మరి ఆముక్త మాల్యద మొదలూ సారంగధర దాకా ఎన్ని (ప్రయోగాలు వారు చూపించారని ?

ఇట్లే ఎన్నెన్నా వివరించవచ్చును.

ఒక్కచోట గిడుగువా రన్న ఒకే ఒక్క మాట కాదనవలసి వస్తున్నది. ఇందులో ఉన్న మాట లివి:

"చనుదెంచు, అరుగుదెంచు, పోవుదెంచు మొదలయిన క్రియలు అనేకము (ప్రాచీన భాషలో ఉన్నవి. వీటిలో తెంచు అనుబంధముగా ఉన్నది. వీటికి ముత్తు పరమైనప్పుడు తే—తేరు—లగునని (బా. క్రి. 113) వ్యాకరణమం దున్నది. చొచ్చు, పుచ్చు, తోచు, మొలచు, వగచు మొదలయిన చుకారాంత క్రియలకు 'తెంచు' అనుబంధముగా చేర్చినప్పుడు ఆ చువర్ణము లోపించునని కూడా వ్యాకరణమం దున్నది. (బాల. క్రి. 113) ఈ లక్షణము సృష్టముగా ఉన్నా శ. ర. లో 'వగదెంచు 'దే. (ప్రే. వగదెంచు జేయు—పరిష్కరించు అని అర్థము చెప్పి 'వగదెగు. దే. అ. క్రి (వగ + తెగు) పరిష్కృత మగు అని కృతక శబ్దము కల్పించి చేర్చినారు. ఇది వాస్తవముగా వగచు + తెంచు = వగదెంచు శ. ర. లో ఇచ్చిన (ప్రయోగమందున్న ఇతర (ప్రయోగములందున్ను శ. ర. లో చెప్పిన అర్థమూ పట్టదు." (38 పుట.)

వగదెగు అనేది కృతక పదం కాదు. నేటికీ రాయలసీమలో అనుదినం (ప్రతి గ్రామంలో వినపడే మాటే.

"ఈ వ్యవహారం వగదెగిపోవలసిందే" "ఇదేదో వగదెంచిపోండి—పెద్దలు వచ్చినారు"

అనే విధంగా వినవచ్చే మాట ఇది.

ఇంతేకాక—నాకూ వానికీ వగదెగిపోయింది = ఇక సంబంధం తుదిగా తెగిపోయింది అనే అర్థం లోనూ వాడుకలో ఉన్నది.

పూరా బాకీ వగదెంచుకున్నాను—అనీ అంటారు.

దీనిమీద కృదంతమూ ఏర్పడి—వగదెంపులు అనే మాటా అక్కడ ఉన్నది.

ఇక శ. ర. లోని (ప్రయోగంలో అర్థం కుదురుతుందనే అనుకుంటాను.

"పరు డిపు డే వధూటి జెఱపట్టిన వాని వధించి సాధ్వి రుూ తరుణి యటంచు జీకొనుట ధర్మువుగా వగదెంచె రాఘవేశ్వరుడు..."

ఉత్తర రామాయణంలోని ఈ (ప్రయోగంలో రాఘవు డలా తుదిగా తేల్చివేసినాడు—అని చెప్పడానికేం—చెప్పవచ్చును.

అయినా ఈ మాట తప్పేనా వారి మిగతా వాదం ఏదీ సరస్తం కాదు. ఇందులో శబ్ద రత్నాకరంలోని అర్థాలన్నీ సరసీ అర్థం కాదు.

ఆనుషంగికంగానే నేనూ వివరించాను.

ఈ అపూర్వ (గంథం పునర్ముద్రితంకావడం ఎంతైనా మంచిది. ఇట్లే బాలకనిశరణ్యం వగైరాలూ రావాలి.

సీనారతిగారి భారతీతత్వం, నిడుదవోలు వెంకటరావుగారి అపూర్వసదవ్రయోగాలు—ఈ కోవకు చెందినవే.

ఒకప్పుడు వార (ప్రతివాదాలకోసమైనా వదపదార్థ చర్చ చాలా జరిగింది. ఇప్పుడు అవాటినవల. విశాఖపట్నంలో కాణియమ్మారావుగారి నవ్వి తిరిగి పాఠకుల కందివ్వవలసిన అవసరం ఎంతైనా ఉన్నది.

ఈ గ్రంథం (ప్రచురించిన వారి సభినందనీయం, మిగతవీ త్వరలో వెలువరిస్తారని ఆశిస్తున్నాను.

—విశ్వం

ఆంధ్ర లక్షణ సంగ్రహము

(తర్వ: విద్వాన్ రావూరి దొరసామి శర్మ, బి. ఓ. యల్., (ప్రతులకు: గ్రంథకర్త, హిందూ హైస్కూలు, తిరువల్లిక్కేణి, మదరాసు—5. వెల: 75.)

ఇది హైస్కూలు విద్యార్థులకోసం వారి పాఠ్యక్రమాన్ని మనసులో ఉంచుకొని సులభంగా వారికి తెలిసేట్లు వ్రాసిన గ్రాంథిక వ్యాకరణం.

అనలు తెలుగే తలనొప్పిగా ఉండి, తెలుగు వ్యాకరణం మఱీ అరతల నొప్పిగా ఉంటున్నదనుకునే విద్యార్థులకు, మఱీ అంత చిక్కులూ, టిత్తులూ, దుఱ్ఱులూ మొదలైన పారిభాషిక పదక్లేశమూ, సంక్లిష్ట (ప్రక్రియా పద్ధతీ సులువుగా తెలియుటకు శ్రీ శర్మగారు చాలా చాలా (ప్రయత్నించినట్లు ఈ గ్రంథం చూడగానే తెలుస్తుంది.

అనేక లక్షణ (గంథాల అనుదిన పర్యవేక్షణంలో నిమగ్నులైన శ్రీ శర్మగారు, తమ లక్షణ జ్ఞానము వినియోగించుకొని, విద్యార్థుల పాఠ (ప్రవచనాలలోని తమ అనుభవాన్ని అవలంబనం చేసుకొని ఈ (గంథం రచించిరి గనుక, విద్యార్థులందఱికూ ఇది అత్యుపయోగకరమని దృఢంగా చెప్పవచ్చును.

ఆనంద లహరి

రచన: శ్రీ దేవరకొండ చిన్న కృష్ణశర్మ. చార్లెస్ కింగ్‌స్లీ రచన 'హెర్వ్యూస్' అనే కథ ఆధారంగా వ్రాయబడిన చక్కని నవల.

గిరిదుర్గానికి రాజ్యవర్ధనుడు రాజు. ఆతని పుత్రులు గుణవర్ధన, బలవర్ధనులు ఇద్దరూ దుర్మార్గులే. ఒక రోజున బలవర్ధనుడి ఆస్థానానికి ఒక వృద్ధుడు వచ్చి తన దౌహిత్రుని చేతిలో మరణం తప్పదని హెచ్చరించి వెడతాడు. బలవర్ధనుడు కుమార్తె శ్రీ దేవిని, ఆమె బిడ్డను ఒక పెట్టెలో పెట్టి సముద్రంలో వదిలి వేయిస్తాడు. ఆ పెట్టె సింహళతీరానికి కొట్టుకు పోతుంది. మత్స్య కేతువు అనే సింహళ రాజు తమ్ముడు ఆమె నాదరిస్తాడు. అక్కడ సింహళ రాజు సింహకేతువు ఆమెను వశపరుచుకో కూస్తాడు. శ్రీదేవి కొడుకు హర్షవర్ధనుడు దుర్ముఖి అనే రక్కసిని పంపి దారిలో ఇందు ముఖినిశాపవిముక్తునిచేసి, సింహకేతువునువిర్జించి తిరిగి తన గిరిదుర్గానికి కూడా రాజౌతాడు.

చక్కని జానపదగాథ. అపూర్వమైన మృదు మధుర శైలిలో రచన సాగింది. డెమ్మీ 1/8 సైజు, 68 పేజీలు మూల్యం పన్నెండణాలు. ప్రాప్తిస్థానం: ప్రేమచంద్ పబ్లికేషన్స్, విజయవాడ.—

భూప్రదక్షిణం

రచన: శ్రీ దేవరకొండ చిన్నకృష్ణ శర్మ.

సుప్రసిద్ధ ఫ్రెంచి రచయిత జూల్‌వెర్న్ రచించిన 'ఎరౌండ్ ది వరల్డ్ ఇన్ ఎయిటీ డేస్' అనే (గంథాని కిది స్వేచ్ఛానుకరణ.

ఫిలియాస్ ఫాగ్ లండన్‌లో తన మిత్రులతో కలిసి కులాసాగా కబుర్లు చెప్పుకుంటూ ఎనభై రోజుల్లో భూప్రదక్షిణం చేసివస్తానని పందెం వేస్తాడు. దోవర్ నుంచి బయలుదేరి బొంబాయి. కలకత్తా, హాంగ్‌కాంగ్, అమెరికాల మీదుగా హుటాహుటిని (ప్రయాణాలు సాగించి తిరిగి అన్న నాటికి లండన్ చేరుకొని స్నేహితులకు విస్మయం కలిగించిన విచిత్ర సాహసిక గాథ. బాలలకు విజ్ఞానప్రదమైన కథ.

డెమ్మీ 1/8 సైజు. 72 పేజీలు. మూల్యం: పన్నెండణాలు. ప్రచురణ: ప్రేమచంద్ పబ్లికేషన్స్, విజయవాడ-1.

నెం. 999

రచన: శ్రీ కొమ్మూరి సాంబశివరావు, డిటెక్టివ్ నవల.

అంతర్జాతీయ శాస్త్రజ్ఞుల సమావేశానికి హాజరు కావలసిన భారతీయ అణుశాస్త్రవేత్త మోహన్‌కుమార్ సమావేశానికి వస్తూవుండగా గల్లంతు కావడంతో హోం సెక్రటరీ డిటెక్టివ్ యుగంధర్‌ను కోరుతాడు మోహన్‌కుమార్ జాడను తెలుసుకోవాలని. అణుశక్తి (ప్రతిరింగాలు పేపెట్టిన మోహన్‌కుమార్‌ను ఎవరు సరిపాన్‌కు గానిసోయినదీ తన సహచరుడు రాజు సహాయంతో యుగంధర్ కనిపెడతాడు. అదే ఈ నవలలోని కథాంశం. దీనిని శ్రీ సాంబశివరావు హుంచి పటుత్వంతో వ్రాశారు. అమెరికన్ పాకెట్ సైజు 128 పేజీలు. వెల 80 నయా పైసలు. ప్రచురణ: ఆధునిక గ్రంథమాల, 22, హబీబుల్లా రోడ్, త్యాగరాయనగర్, మద్రాసు—17.

మర మనిషి

రచన: జయశ్రీ. ఇది డిటెక్టివ్ సీరియల్ నవల. వృద్ధుడైన రోగిష్టి తండ్రిని (శీకాళం ఆసుపత్రిలో చేర్పించడానికి తీసుకు వెడుతున్న మణిని యిద్దరు దుండగుల బారినుంచి కాపాడిన నల్లరంగుడుదొంగ ఏనాడో తన భర్త చనిపోయాడని చెప్పుకొంటున్న లక్ష్మిని కలుసుకొని ఆశ్చర్య నిశ్చయాలు కలిగించి, తన కుమార్తెను, తన కుమారుని చిక్కులనుంచి తప్పించిన చక్కని కథ. రచన బాగుంది. పాకెట్ సైజు, 88 పేజీలు. వెల: 50 నయాపైసలు, ప్రచురణ: పరిశోధన పబ్లికేషన్స్, 31. బిగ్ స్ట్రీట్, ట్రిప్లికేన్, మద్రాసు 5.

కొండమీది కోతి

రచన: జయ శ్రీ. కొండజాతుల (ప్రజల ఆచార వ్యవహారాలు వారి భక్తి, శోయా అనే కోతి చేసిన చిత్ర చర్యలు అభివర్ణించే జానపద సీరియల్ కథలో మొదటి భాగమిది. 1/12 డెమ్మీ సైజు. వెల 25 నయా పైసలు. ప్రచురణ: రూపవాణీ కార్యాలయం, 16, సుంకురామచెట్టి వీధి, జి. టి. మద్రాసు 1.

మధుర స్వప్నం

క్రింద టి వారం. ఎం. వి. ఎస్. పబ్లికేషన్స్, మద్రాసు 1. వారి ఈ (ప్రచురణ సమీక్షలో వెలువరింపబడింది. మూల్యం 80 నయా పైసలు.

—రాధాకృష్ణ

మిట్టపల్లాలు

(5 వ పేజీ తరువాయి)

క్షణ కాలం పాటు అక్కడ నిశ్శబ్దం తాండవించింది. మౌనాన్ని భంగ పరుస్తూ లక్ష్మమ్మ అన్నది "వచ్చిన వాళ్ల నెలా పొమ్మంటాము."

చటుక్కున అందుకున్నాడు పరంధామయ్య "అదే నేనూ అంటూ వుంట....వచ్చిన వాళ్ల నెలా పొమ్మంటాం. పొమ్మనలేము. కాని, ఎలా ఈ మహా సముద్రాన్ని లూదా వడ్డు చేరటం? అది "పెద్ద సమస్య" నిస్పృహతో పరంధామయ్య శరీరాన్ని పక్కపై చేరవేశాడు.

భర్త పడే బాధలను ఆమె అర్థం చేసుకుంది. ఆమె హృదయం కూడా భర్త హృదయంతో పాటు అలమటిస్తూనే ఉంది. కాని, బాధ పడటం వలన వచ్చేదేముంది. పరిష్కార మార్గం కావాలి. కనీసం వచ్చిన వారిని గౌరవంగా సాగనంపాలి. కొడుకు కాలేజీ జీతం కట్టడానికీ డబ్బు కావాలి. కొడ్డిగానో, గొప్పగానో అప్పులు తీరాలి. ఈ గడ్డు సమస్యలు మనోవ్యథ చెందటం వలన పరిష్కారం కావు. ఇవన్నీ పరిష్కారం కావటానికి లక్ష్మి కటాక్షం కావాలి. అదే శూన్యం.....

పరంధామయ్య బాధగా కళ్లు మూసుకున్నాడు. లక్ష్మమ్మ ముఖంలో నిరాశా నిస్పృహలు అలుముకున్నయ్. ఏమి చేయటం? ఇద్దరి బుర్రలు ఉపాయాన్వేషణతో మునిగిపోయాయి. నిరాశ అలముకున్న లక్ష్మమ్మ ముఖంలో ఒక చిన్న ఆశా రేఖ తళుక్కుమని మెరిసింది. మెమ్మదిగా భర్త మంచం దగ్గరకు వచ్చి "వదు కున్నారా!" అన్నది. ఆలోచనా పరంపరలో మునిగి ఉన్న పరంధామయ్య భార్య పిలుపుతో చటుక్కున కళ్లు తెరిచాడు. ఏ మన్నట్లు ఆమె ముఖంలోకి చూశాడు. ఆమె ముఖంలో ఉన్న కాంతిరేఖ పరంధామయ్యకు గోచరమయింది. దాంతో ఆయనకు చిన్న ఆశ ఉదయించింది.

లక్ష్మమ్మ మంచం దండెపై కూర్చుని మెమ్మదిగా అంది,

"నేను చెప్పినట్లు చేస్తారా"

"ఏమిటి" అన్నాడు పరంధామయ్య కుతూహలంతో.

"అలా చేస్తానని చేతిలో చేయి వేయండి" అని తని చేయిని భర్తవైపు చూపింది విరునవ్వుతో. ఆమె చిరునవ్వు పరంధామయ్య హృదయంలో ఆశను మేల్కొల్పింది. కాని, ఆమె ఆలోచించిన ఉపాయ మేమిటో. అతని కా ఉపాయ మేమిటో ఎంత తర్కించుకున్నా అంతు చిక్కలేదు. భార్యను పీడించాడు అయోమయంగా...అప్రయత్నంగా ఆమె చేతిలో చేయి వేశాడు.

"ఏమిటి చెప్పు ఆ ఉపాయం" అన్నాడు పరంధామయ్య.

"ఇప్పుడు చెప్పను....కాని ఒక్కటే మాత్రం నిజం, నువ్వుతం అంతకంటె మన కింకొకటి మంచి మార్గంలేదు. మీరు నిశ్చింతగా పడుకోండి" భర్త కాళ్లను మెమ్మదిగా వడుతూ అన్నది.

భార్య మాటలలో ఉన్న అంతరార్థాన్ని పరంధామయ్య గ్రహించలేక పోయాడు. కాని, ఆతనికి ఆమె సలహాలపై పూర్తి విశ్వాసముంది. ఆమె స్వరంలో ఉత్సాహం స్ఫురిస్తూంది. ముఖంలో ఆశా రేఖలు తాండవిస్తున్నాయ్. పరంధామయ్యకు భార్య అప్యాయమైన మాటలతో, హృదయంపైనుండి పెద్ద బరువును దించినట్లయింది. ఆమె మెమ్మదిగా కాళ్లు పడుతూంటే ఎన్నడూ ఎరుగని గాఢ నిద్రలో మునిగిపోయాడు పరంధామయ్య.

మరునాడు ఉదయం పరంధామయ్య నిద్రనుండి మేల్కొన్నాడు. లక్ష్మమ్మ ఉత్సాహంతో దైనందిన చర్యలో మునిగిపోయింది. పరంధామయ్య హృదయం, భార్య అలోచించిన ఉపాయ మేమిటో తెలుసుకోవాలన్న ఉత్సాహంతో ఉరకలు వేస్తుంది. త్వరితగతిని కాలకృత్యాలు నిర్వర్తించుకొని ఉత్సాహంగా భార్యను కేకవేశాడు. భర్త పిలుపుతో లక్ష్మమ్మ పమిట చెంగులో చేయిని దూచుకొని అక్కడకు వచ్చింది.

"ఏమిటా ఉపాయం" అన్నాడు పరంధామయ్యని ఉత్సాహంగా.

ఆమె మెమ్మదిగా పమిట చెంగు చాటున ఉన్న చేతిని బయటకు తీసి, చిన్నమూటను భర్త చేతిలో పెట్టింది. "ఏమి టిది" అంటూ పరంధామయ్య ఆతురతతో మూట విప్పి, అందులో ఉన్న వాటిని చూసి నిర్ఘాంత పోయాడు. కండ్లలో నీరు అప్రయత్నంగా నిలిచింది.... నీటితో నిండిన ఆతని కండ్లకు మూటలో ఉన్న వస్తువులు మసక మసకగా కన్పిస్తున్నవి. ఆయన నోటి వెంబడి మాటలు రావటంలేదు. స్థంభాకృతి దాల్చాడు పరంధామయ్య. భర్త నేత్రాలు సజల పూరితాలవటంతో లక్ష్మమ్మ కండ్లు కూడా చమర్చాయి.

ఆ మూటలో ఉన్న వస్తువులు, ఎన్నడూ ఏ సమయంలో కూడ నురువరాని, విడరాని వస్తువులు.....ఎక్కడో ఏ మూల మూలలలోనో పుట్టి పెరిగిన రెండు జీవితాలను, ఒక దగ్గరకు చేర్చి శాశ్వతంగా బంధించిన పవిత్ర సూత్రం, మంగళ సూత్రం, నానుతాడు—మధ్య జిగేల్ మని (ప్రకాశిస్తూంది. ఆ (ప్రక్కగా (ప్రధాన సమయంలో తన తండ్రి, వివాహ నిశ్చయార్థ చిహ్నంగా లక్ష్మమ్మ కిచ్చిన వజ్రపు పిడి ఉంగరం తళతళ లాడుతూ కాంతులు వెదజల్లుతూంది. వీటికి మధ్యగా తమ వైవాహిక జీవిత ఫలితంగా జన్మించిన (ప్రథమ పుత్రునికి (ప్రేమతో, అతి కష్టపడి చేయించిన పులిగోరు పతకం కాంతులీనుతూంది. అది తమ (ప్రథమ సంతానం యొక్క జ్ఞాపక చిహ్నం. ఆ వస్తువులే ఆ కుటుంబంలో అధికప్రాముఖ్యతను సంపాదించుకున్నవి